జడ్పీ చైర్‌పర్సన్‌కు ఆహ్వాన పత్రికను అందిస్తున్న కమిటీ సభ్యులు

ముక్కోటి ఏకాదశికి ఆహ్వానం

జగిత్యాల, డిసెంబర్ 21: జిల్లా కేంద్రానికి సమీపాన ఉన్న అంబారిపేటలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ దర్శనానికి హాజరు కావాలని జగిత్యాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇక్కడ అంబారిపేట సర్పంచ్ గంగాధర్, ఆలయ చైర్మన్ మల్లేశం, కమిటీ సభ్యులు రమేశ్, జలంధర్ పాల్గొన్నారు.

సంఘ అభ్యున్నతికి కృషి చేస్తా

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- మున్నూరు కాపు సంఘం సభ్యులతో సమావేశం

జగిత్యాల, డిసెంబర్ 21: మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత హామీ ఇచ్చారు. సారంగాపూర్ మండలం పెంబట్ల, పోచంపేటలోని మున్నూరు కాపు కుల సంఘం సభ్యులతో గురువారం సమావేశమై, మాట్లాడారు. కుల సంఘం అభివృద్ధికి సహకరిస్తానన్నారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు దుబ్బయ్య, నరేశ్, శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా కొక్కు గంగాధర్

కొక్కు గంగాధర్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 21: పట్టణానికి చెందిన ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్‌ను సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా హైదరాబాద్ రీజియన్‌లోని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా నియామక పత్రాన్ని అందించారు. కొక్కు గంగాధర్ ఈ పదవిలో రెండు సంవత్సరాల పాటు కొనసాగుతారని ఆ నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగాధర్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు.

ఇండియా కూటమి ఎంపీల తీరుపై నిరసన

మెట్‌పల్లి: నోటికి నల్ల గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న బీజేపీ శ్రేణులు

మెట్‌పల్లి, డిసెంబర్ 21 : ఉపరాష్ట్రపతిని అవమానించిన ఇండియా కూటమి ఎంపీల తీరును వ్యతిరేకిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు గురువారం మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఆ పార్టీ శ్రేణులు నోటికి నల్ల గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. విపక్షాల సభ్యుల తీరు అత్యంత దారుణంగా ఉందని బీజేపీ పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్ విమర్శించారు. రాజ్యసభ చైర్మన్‌కు రాహుల్‌గాంధీ, కూటమి ఎంపీలు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, నాయకులు దొనికెల నవీన్, యాదగిరిబాబు, ఇల్లెందుల శ్రీనివాస్, కొండ్లెపు శ్రీనివాస్, బండారి రమేశ్, గంగాధర్, పిన్నంశెట్టి , బొడ్ల నగేశ్, సుంకెటి విజయ్, కొయ్య లక్ష్మణ్, సౌజన్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల కార్గిల్ చౌక్ వద్ద ..

కోరుట్ల, డిసెంబర్ 21: పట్టణంలోని కార్గిల్ చౌక్ వద్ద గురువారం బీజేపీ శ్రేణులు నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఉప రాష్ట్రపతిపై కాంగ్రెస్ ఎంపీల తీరును నిరసిస్తూ బీజేపీ శ్రేణులు మౌన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పీసరి నర్సయ్య, తిరుమలవాసు, చిరుమల్ల ధనుంజయ్, సుధవేణి మహేశ్, పోతుగంటి శ్రీనివాస్, ఆకుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్‌లో ధర్నా, రాస్తారోకో

కథలాపూర్, డిసెంబర్ 21: మండల కేంద్రం రోడ్డుపై బీజేపీ నాయకులు ధర్నా, రాస్తారోకో చేశారు. అనంతరం రాహుల్‌గాంధీ ఫ్లెక్సీని దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గండ్ర విజయ్‌రావు, నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, మామిడిపెల్లి ప్రవీణ్, మహేశ్, గణేశ్, సత్యం, మీన్‌రెడ్డి, నవీన్, ప్రణీత్‌గౌడ్, రణధీర్, లింగారెడ్డి, రాజాగౌడ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలి

మెట్‌పల్లి, డిసెంబర్ 21: మహాలక్ష్మి పథకం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బస్సులు మహిళలతో నిండిపోతుండడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నదని, విద్యార్థులకు నిర్ణీత వేళల్లో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మెట్‌పల్లి డిపో మేనేజర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఉచిత ప్రయాణం వల్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారని, విద్యార్థులు సరైన సమయానికి కళాశాలలకు వెళ్లలేకపోతున్నారని బస్సులో సీట్ల కొరతతో ఫుట్‌బోర్డుపై విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేయాలని పట్టణ కార్యదర్శి కాసిపాక అరవింద్ అన్నారు. ఈ కార్యక్రమంలో అభివెంకట్, మారుతి, జావిద్, ఈశ్వర్, జయంత్ పాల్గొన్నారు.

గ్రామాల్లో కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన

మల్లాపూర్: మొగిలిపేటలో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజశ్రీనివాస్

మల్లాపూర్, డిసెంబర్ 21: మొగిలిపేట, నడికుడ, ఓబులాపూర్ ఎస్టీ తండా గ్రామాల్లో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజశ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన ఉండాలని తెలిపారు. అనంతరం గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రదర్శించారు. కార్యక్రమాల్లో సర్పంచులు వనతడపుల నాగరాజు, భూక్యా రుక్మ, భూక్యా రజిత, ఎంపీవో జగదీశ్, మండల వైద్యాధికారిణి వాహిని, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బట్టపల్లి, మ్యాడారం తండా గ్రామాల్లో..

సారంగాపూర్, డిసెంబర్21: బట్టపల్లి, మ్యాడారం తండా గ్రామాల్లో భాగంగా వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొని పోషన్ అభియాన్ పథకం ఉపయోగాల గురించి వివరించారు. అంగన్‌వాడీల ద్వారా అందించే సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి, ఎంపీడీఓ రాజేంధర్, మండల వైద్యాధికారి రాణిమైత్రి రెడ్డి, సుపర్‌వైజర్ కిశోర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోరుట్ల రూరల్, డిసెంబర్ 21: జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ గుగ్లిల్ల సురేశ్ గౌడ్ తల్లికి హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో శస్త్ర చికిత్స ఇటీవల నిర్వహించారు. గురువారం ఎంపీపీ తోట నారాయణ దవాఖానకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

తప్పుడు ప్రచారంతో తప్పని అవస్థలు

కరీంనగర్ రోడ్డులోని అక్షయ గ్యాస్ ఏజెన్సీ ఎదుట క్యూలో ఉన్న జనం

- ఈకేవైసీ ఉంటేనే రూ.500 సిలిండర్ పుకార్లు
- ఏజెన్సీల వద్ద జనం బారులు
- రోజంతా అక్కడే

జగిత్యాల టౌన్, డిసెంబరు 21: గ్యాస్ ఏజెన్సీలు కిక్కిరిసిపోతున్నాయి. ఈ కేవైసీ చేయించుకున్నవారికి రూ.500కే సిలిండర్ ఇస్తారని వచ్చిన పుకార్లతో విని యోగదారులంతా ఏజెన్సీలకు పరుగులు తీస్తున్నారు. రోజంతా అక్కడే ఉండి మరీ పని పూర్తి చేసుకొని మరీ ఇంటికి వస్తున్నరు. వాస్తవానికి ఉజ్వల పథకం కింద ఉచిత సిలిండర్ పొందిన లబ్ధిదారులు ఈ నెల 31లోగా ఈకేవైసీ చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఆ పథకం లబ్ధిదారులు ఏజెన్సీల వద్దకు వెళ్లి చేయించుకుంటుండగా, మిగతా వినియోగదారులు ఆపోహపడుతున్నారు. ఇదే టైంలో అయితే ఈ కేవైసీ చేయించుకున్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500కే సిలిండర్ ఇస్తున్నారనే ప్రచారంతో ఏజెన్సీలకు వెళ్తూ బారులు తీరుతున్నారు. ఇది కేవలం ఉజ్వల పథకం లబ్ధిదారులకు మాత్రమే అని, కొత్త ప్రభుత్వం రూ.500 సిలిండర్ గురించి ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదని ఏజెన్సీల నిర్వాహకులు చెబుతున్నా వినకుండా అక్కడే ఉండిపోతున్నారు. నిత్యం పని చేస్తేనే పూట గడిచే బీడీ కార్మికులైతే లైన్లో చెప్పులు పెట్టి పక్కన కూర్చొని బీడీలు చేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తున్నది. దీనికి తోడు సర్వర్లు మొరాయించడంతో పని పూర్తికాకపోవడంతో ఉదయం వచ్చిన వాళ్లు రాత్రి 7 గంటలైనా అక్కడే ఉంటున్న పరిస్థితి కనిపిస్తున్నది.

గ్యాస్ దుకాణం వద్దే బీడీలు చుడుతున్న మహిళ

లారీ బోల్తా.. తప్పిన ప్రమాదం

మెట్‌పల్లి, డిసెంబర్ 21: పట్టణంలోని వట్టి వాగు సమీపంలో జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజాము ఓ లారీ బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్ అలీ మహ్మద్ (25) స్వల్ప గాయాలయ్యాయి. ఈ సమయానికి రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రాజస్థాన్‌కు చెందిన లారీ జగిత్యాల నుంచి నిజామాబాద్‌కు నీలగిరి కర్రలతో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

రేపు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 21: మెట్‌పల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీపీ మారు సాయిరెడ్డి అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. ఆయా శాఖలపై సంబంధిత అధికారులు ప్రగతి నివేదికలు సమర్పిస్తారని, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని సూచించారు.

'డంప్ యార్డును తొలగించాలి'

రాయికల్, డిసెంబర్ 21: రాయికల్ పట్టణంలోని వడ్డెర కాలనీ సమీపంలో డంపింగ్ యార్డు నుంచి దుర్వాసన, చెత్త కాల్చిన సమయంలో వెలువడే పొగ వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దానిని వెంటనే తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ వాహనాలను ఆపి కాలనీవాసులు నిరసన తెలిపారు. కాగా, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, తహసీల్దార్ ఖయ్యూం హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పూడూర్‌ను మండలం చేయాలి

- పది గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్లకార్డులతో నిరసన
- ప్రతిపక్షాల మద్దతు

తిప్పాయిపల్లి గ్రామంలో ప్లకార్డులతో నినాదిస్తున్న నాయకులు

కొడిమ్యాల, డిసెంబర్ 21: పూడూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని 10 గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు గురువారం తిప్పాయిపల్లిలో నిరసన తెలిపారు. ప్లకార్డులను పట్టుకొని నినదించారు. కొడిమ్యాల మండలంలోనే పెద్ద గ్రామమైన పూడూర్‌ను నమిలకొండ, తుర్కాశీనగర్, శ్రీరాములపల్లి, తిప్పాయిపల్లి, నల్లగొండ, చెప్యాల, అప్పారావుపేట, గౌరాపూర్, నర్సింహులపల్లి గ్రామాలను కలుపుతూ మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే జేఏసీగా ఏర్పడి అన్ని పార్టీల నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేయనున్నట్లు చెప్పారు. మండల కేంద్రంగా ప్రకటించేదాకా ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.

జగిత్యాలకు చేరిన రాములోరి అక్షింతలు

అక్షింతలు, చిత్రపటంతో శ్రీరామ సేవకులు

జగిత్యాల టౌన్, డిసెంబరు 21: అయోధ్యలో బాల రాముని పూజలో ఉపయోగించిన అక్షింతలు, రామాలయ చిత్రపటం గురువారం జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, జగిత్యాలకు చేరిన అక్షింతలు, రామాలయ చిత్రపటానికి శ్రీరామ సేవకులు స్వాగతం పలికారు. గీతా విద్యాలయం, టవర్‌సర్కిల్ మీదుగా తహసీల్‌చౌరస్తా , పాతబస్టాండ్, కొత్త బస్టాండ్ నుంచి విద్యానగర్‌లోని శ్రీరాముల మందిరం దాకా ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, గడసు భూమన్న, సంపత్‌రావు, గుండేటి మహేష్, బిట్టు, వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడు జట్టవేని అరుణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి గాజోజి సంతోష్ ఉన్నారు.

సదరం శిబిరాలు షెడ్యూల్ విడుదల

జగిత్యాల అర్బన్, డిసెంబర్ 21: దివ్యాంగుల వైకల్య శాతం నిర్ధారణ కోసం సదరం క్యాంపుల నిర్వహణకు గాను డిసెంబర్ నెలకు సంబంధించిన షెడ్యూల్‌ను జగిత్యాల జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రాములు గురువారం విడుదల చేశారు. సదరం సర్టిఫికెట్ల గడువు ముగిసిన వారు సదరం క్యాంపు కోసం స్లాట్ బుకింగ్‌ను నేటి నుంచి చేసుకోవచ్చని చెప్పారు. డిసెంబర్ 27న ఆర్థో, 28న హియరింగ్, 29న మానసిక వైకల్యం సంబంధ పరీక్షలను జిల్లా ప్రధాన దవాఖానలో, 30న దృష్టి సంబంధిత దివ్యాంగులకు దరూర్ క్యాంపులోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహిస్తామని చెప్పారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కోనరావుపేట గ్రామానికి ఆర్టీసీ బస్సు



కోనరావుపేట వరకు బస్సును ప్రారంభిస్తున్న నాయకులు

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 21: మెట్‌పల్లి మండలం కోనరావుపేట గ్రామానికి ఆర్టీసీసీ బస్సు ప్రారంభమైంది. గురువారం కోరుట్ల బస్టాండ్ నుంచి ప్రారంభమైన బస్సులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మెట్‌పల్లి మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పార్టీ కోరుట్ల పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, పార్టీ కోరుట్ల మండలాధ్యక్షుడు కొంతం రాజం, కౌన్సిలర్ నయూం తదితరులు కోనరావుపేట గ్రామం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ, కోరుట్ల పట్టణం నుంచి రామారావుపల్లె, కోనరావుపేట మీదుగా కథలాపూర్ మండలం దూలూరు, పెగ్గెర్ల, భూషణరావుపేట, కథలాపూర్ వరకు ఈ బస్సు ప్రయాణిస్తుందన్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు ట్రిప్పులు నడుపనున్నట్లు పేర్కొన్నారు. కాగా బస్సు ప్రారంభంపై కోనరావుపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మారు గంగారెడ్డి, సాయిరెడ్డి, మిట్టపల్లి భూమేశ్, పరంధాములు, స్వామి, ఇంద్రాల రవి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు ఆలయ కమిటీ సభ్యుల సన్మానం

కోరుట్ల, డిసెంబర్ 21: పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ ఆలయంలో ఏటా నిర్వహించే అయ్యప్ప జాతర మహోత్సవానికి అన్నదాతలుగా వ్యవహరిస్తున్న పలువురిని ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాతలకు స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు చిద్రాల నారాయణ, గడ్డం మధు, రాజేందర్‌రావు, బట్టు హరికృష్ణ, చలిగంటి వినోద్‌కుమార్, అజయేంధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో అన్నదాతను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన గురుకుల విదార్థినులు

అథ్లెటిక్స్‌లో గురుకుల విదార్థినుల సత్తా

జగిత్యాల రూరల్, డిసెంబర్21: అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో జగిత్యాల గురుకుల డిగ్రీ కళాశాల విదార్థినులు సత్తాచాటారు. కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన పోటీల్లో నాలుగు పోటీల్లో ప్రతిభ చూపారు. 20కిలోమీటర్ల రేస్ వాక్‌లో ఏ కీర్తి ప్రథమ స్థానంలో నిలిచింది. 200మీటర్ల పరుగు పందెంలో అలేఖ్య ద్వితీయ, బీ శ్రావణి మూడో స్థానంలో నిలిచింది. 1500మీటర్ల పరుగు పందెంలో ఎం స్వాతికాంజలి తృతీయ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ హరీరామ్ లావుడ్యా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిభచూపిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

'అరుణోదయ'లో యాక్సిస్ బ్యాంక్ క్యాంపస్ డ్రైవ్

కోరుట్ల, డిసెంబర్ 21: పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలో గురువారం యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ పోతాని నవీన్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న కళాశాల ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే క్యాంపస్ డ్రైవ్‌కు హాజరయ్యే అభ్యర్థుల వయసు 26 ఏళ్లకు మించరాదని పేర్కొన్నారు. వార్షిక వేతనం రూ.2.24 లక్షలతో పాటు పీఎఫ్, ఇంటెన్సివ్ ఇస్తామని చెప్పారు. అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 9032060393 సెల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఉద్యోగావకాశాలు కల్పించాలి

జగిత్యాల, డిసెంబర్ 21: ఏండ్లుగా విద్య బోధన చేస్తున్న అనియత విద్యా బోధకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డిని అనియత విద్యాబోధకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేతిపల్లి సమ్మిరెడ్డి కోరారు. విద్యాశాఖ, ఇతర శాఖలలో రికార్డు అసిస్టెంట్‌గా, జూనియర్ అసిస్టెంట్, లైబ్రేరియన్, గురుకులాలు, అటెండర్ తదితర పోస్టుల్లో వయోపరిమితి లేకుండా ఉద్యోగ నియామకాలు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అనియత విద్యా బోధకులుగా దాదాపు 25 ఏండ్లుగా పనిచేస్తున్నట్లు, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పోస్ట్‌గ్రాడ్యుయేట్లు చదివిన వారు ఉన్నారని, వారందరికీ ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. ఈ విషయమై నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి న్యాయం చేయాలని గతంలో కోరిన విషయాన్ని గుర్తు చేశారు.

గురు చరిత్ర పారాయణ మహాయజ్ఞం

కోరుట్ల, డిసెంబర్ 21: పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం దత్త జయంతిని పురస్కరించుకొని సామూహిక గురు చరిత్ర పారాయణ మహాయజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు జరిపించారు. అనంతరం భక్తులకు గురు చరిత్ర పుస్తక వితరణ చేశారు. కార్యక్రమంలో ఈవో అనూష, అర్చకులు పాల్గొన్నారు.

చోరీ జరిగిన ఇంటి వద్ద పరిశీలిస్తున్న జగిత్యాల టౌన్ సీఐ నటేశ్

జగిత్యాలలో దొంగల బీభత్సం

- ఐదు ఇండ్లలో చొరబడ్డ దొంగలు
- 3.5 తులాల బంగారు నగలు, రూ.40వేల నగదు అపహరణ

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 21: జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. బ్రాహ్మణవాడలో తాళం వేసి ఉన్న ఐదు ఇండ్లలో చొరబడి మూడున్నర తులాల బంగారు నగలు, రూ.40 వేల నగదును ఎత్తుకెళ్లారు. జగిత్యాల సీఐ నటేష్, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణవాడకు చెందిన రమ ఇంటికి తాళం వేసి పక్కనే ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది. అదే కాలనీలో ఓ ఇంటిపైన ఇద్దెకు ఉంటున్న లావణ్యతో పాటు మరో మూడు ఇండ్ల యజమానులు తమ ఇండ్లకు తాళాలు వేసి శుభకార్యాలు, ఇతర పనుల మీద గ్రామాలకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన దొంగలు తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. రమాదేవి ఇంట్లోంచి తులంన్నర బంగారు నగలు, లావణ్య ఇంట్లోంచి రెండు తులాల బంగారు నగలు, రూ.40వేల నగదును ఎత్తుకెళ్లారు. సమాన్లను చిందరవందరగా పడేశారు. కాగా, చోరీకి గురైన ఇండ్లను సీఐ నటేష్ పరిశీలించారు. క్లూస్ టీం సభ్యులు సైతం వివరాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా, దొంగలు తమ ఆనవాళ్లు దొరక్కకుండా తెలివిగా ప్రవర్తించారు. చోరీ చేసే కంటే ముందే ఇండ్లకు ఉన్న సీసీ కెమెరాలు, డీవీఆర్‌ను సైతం పగులగొట్టి బయట పడేశారు.

నిరసనకు తరలిరావాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పిలుపు

జగిత్యాల, డిసెంబర్ 21: పార్లమెంటులో స్మోక్‌బాంబ్ అంశంపై చర్చించాలని పట్టుబట్టిన విపక్ష సభ్యులను కేంద్ర ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ ఇండియా కూటమి పక్షాన చేపట్టే నిరసనకు తరలిరావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిరసన చేపడతామని చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

మారుతీనగర్, డిసెంబర్ 21: పట్టణంలోని పలు ఆలయాల్లో ధనుర్మాసోత్సవాలు గురువారం కొనసాగుతున్నాయి. కోదండరామాలయం, వేంకటేశ్వరాలయం, చెన్నకేశవాలయాల్లో గోదారంగనాథులను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి వేదపండితుల ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులు సంకీర్తలను చేశారు. ఆయా కార్యక్రమాల్లో ధరూరి కృష్ణమాచారి, సునంద, శ్రీకర్, గోరిట్యాల శ్రీనివాస్, గన్నారం నర్సింహచారి, మురం శెట్టి, రవీందర్, లక్ష్మి, రాధ, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

శిక్షణ తీరును పరిశీలిస్తున్న అధికారులు

గొలపల్లి, డిసెంబర్ 21: బేటీ బచావో, బేటీ పడావో పథకం కింద విద్యార్థినులకు అందిస్తున్న కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మహిళా సాధికారిత కేంద్రం జండర్ స్పెషలిస్టులు గౌతమి, హేమశ్రీ అన్నారు. బేటీ బచావో, బేటీ పడావో పథకం ఆధ్వర్యంలో గొలపల్లి కేజీబీవీలో పీజీడీసీఏ శిక్షణా కార్యక్రమాన్ని మహిళా సాధికారిత కేంద్రం జండర్ స్పెషలిస్టులు గురువారం సందర్శించి కంప్యూటర్ శిక్షణ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు అందించే సేవలు, మహిళా హక్కులు, మహిళా సాధికారిత, హెల్ప్‌లైన్ సెంటర్ల గురించి వివరించారు. అదేవిధంగా గొల్లపల్లిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద బేటీ బచావో, బేటీ పడావో పథకంపై రాస్తున్న వాల్ పెయింటింగ్స్‌ను సైతం పరిశీలించారు. కార్యక్రమంలో గొల్లపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థ